


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 15-11-2023 సంపుటి : 06 సంచిక : 70 పేజీలు : 8 వెల : రూ 3-00

# నేరవేరనున్న కల..

**కోసిగి వాసుల సాగు,త్రాగునీటి కల..**

**ట్రయల్ రన్ విజయవంతం కావడంతో విజయకేతనాలు**



కోసిగి, నవంబర్ 14(విభారె న్యూస్) శతాబ్దాల చరిత్ర కలిగిన కోసిగి రోజు రోజుకు వైశాల్యంలో విస్తరిస్తున్న నేపథ్యంలో సాగునీరు,త్రాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కార దిశలో అలోచించిన నాయకులు లేరు. 2019 సాదారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు వై బాలనాగిరెడ్డి వారి తనయుడు వై ధరణీరెడ్డి కోసిగివాసులకు ఇచ్చిన మాటకు కట్టుబడి,గెలిచిన అనంతరం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పట్టుబట్టి దాదాపు 6కోట్ల రూపాయలతో నిధులను రాబట్టి మొదటి ప్రయ త్నంలోనే దాదాపు 6 కిలోమీటర్ల మేర పైపులైన్ల పనులను చేపట్టి, అటు నాకన్న చెరువు నుంచి సాగునీరు,ఇటు బుగేని చెరువుకు త్రాగునీటి అందించే ట్రయల్ రన్ ను మండల నాయకులతో కలిసి కోసిగి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో వైయస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు మరియు రైతులు జై జగన్,జై బాలనాగిరెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. నేటితో కోసిగి ప్రాంతవాసుల కల ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి,ధరణీ రెడ్డి కృషి చలువే సాగు,త్రాగు నీటి కల నేటితో నేరవేరనున్న కల అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఆరు దశాబ్దాల కల నెరవేరే వేళ.. రేపు పల్నాడు మాచర్లకు సీఎం జగన్




అమరావతి: ) పల్నాడు ప్రజల ఆరు దశాబ్దాల స్వప్నం వరికపుడిశెల ఎత్తిపోతలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుం బిగించారు.ఇందుకోసం బుధవారం మాచర్లలో పర్యటించనున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వరికపుడిశెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు.సీఎం జగన్ మాచర్ల షెడ్యూల్? ప్రకారం.. ఉదయం పది గంటల ప్రాంతంలో తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మాచర్ల చేరుకుంటారు. మాచర్లలో చెన్నకేశవ కాలనీ ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలి వద్ద ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగించి తిరిగి మధ్యాహ్నం తాడేపల్లికి చేరుకుంటారు.పులుల అభయారణ్యం (టైగర్ ఫారెస్ట్)లో వరికపుడిశెల ఎత్తిపోతల, పైపులైన్ పనులు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలంటూ సీఎం వైఎస్ జగన్ చేసిన విజ్ఞప్తికి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అంగీకరించింది. దీంతో వరికపుడిశెల ఎత్తిపోతల తొలి దశ పనులనులైన్ క్లియర్‌అయ్యింది.దాదాపురూ. 340.26 కోట్లతో జరగబోయే పనులకు బుధవారం సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. తొలి దశ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి.. అధునాతన పైప్డ్ ఇరిగేషన్(పూర్తిగా పైపులైన్ల ద్వారా) పద్ధతిలో 24,900 ఎకరాలకు నీళ్లందించే దిశగా అడుగులు వేస్తోంది జగనన్న ప్రభుత్వం.

# వైభవంగా ముగిసిన బర్మాషల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి మూడవ సంఘ వార్షికోత్సవం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 14- నంద్యాల పట్టణంలోని గిప్సన్ కాలనీలో ఉన్న తెలుగు బాప్టిస్ట్ రక్షణాలయం అనుబంధ సంఘమైన బర్మాషాల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి బిటి బిసి చర్చి సంఘ ప్రతిష్ట మూడవ వార్షికోత్సవములు సోమ మంగళ వారం యందు స్థానిక సంఘ కాపరి రెవరెండ్ సిహెచ్ విజయభాస్కర్ అధ్యక్షతనతో రెండు రోజులుగా సాయంత్రం 6 గంటలకు దేవునికి మహిమ కరంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెవరెండ్ జే జాన్ గారు ఫైర్ గాస్పల్ మినిస్ట్రీస్ అమరావతి మరియు డాక్టర్ సజీవన్ రాజు గారు సీనియర్ పాస్టర్ కర్నూలు వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పాపమును వదిలి దేవుని మార్గంలో నడవవలనని యవనస్తులు యవ్వన కాలంలో దేవుని యొక్క కాడి మోయవలయునని అనేక ఆత్మల రక్షణార్థం ప్రార్థించడం జరిగినది. స్థానిక బీటీ బీసీ స్త్రీల సమాజం వారు ప్రత్యేక పాటలు ఆలపించినారు. సండే స్కూల్ పిల్లలు దేవుని పాటలకు నాట్యం చేసి అలరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ కమిటీ వారు స్త్రీల సమాజం వారు అత్యధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొని దేవుని కృపకు పాత్రులు అయినారు.

# విజయవాడలో 20, 21 తేదీల్లో జరిగే 30 గంటల నిరసన దీక్షకు

**పోస్టర్లు విడుదల సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు**

విభారెన్యూస్‌నంద్యాలమా ప్రతినిధి నవంబర్14-రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణాజలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా, రాష్ట్రంలో కరువు పరిస్థితులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఈ నెల 20, 21 తేదీలలో సీపీఐ రాష్ట్ర సమితి అధ్వర్యంలో విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా నంద్యాల సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి





బాబాఫకృద్దిన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, నాగరాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు దారుణంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. 440 మండలాల్లో కరువు తాండవిస్తుంటే కేవలం 103 మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం కరువుపై కేంద్రానికి నివేదిక పంపించలేదని, రాష్ట్రంలో పర్యటించి కరువును అంచనా వేసేందుకు కేంద్ర బృందాలను ఆహ్వానించలేదని మండిపడ్డారు. ఆయకట్టు ప్రాంతాలలోనూ సాగునీరు లేక లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పడకండ్ల గ్రామంలో జగనన్న పల్లెకు పోదాం



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 14 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సచివాలయం పడకండ్ల లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీ బిజేంద్రారెడ్డి (నాని)ఆదేశాల మేరకు జగన్నన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు గురించి వార్డ్ కౌన్సిలర్లు బద్రి సుధామణీ, చిట్టి బోయిన వెంకట సుబ్బమ్మ లు జగనన్న ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు.అనంతరం పట్టణ వైసిపి అధ్యక్షుడు గోపవరం నరసింహారెడ్డి మాట్లాడుతూ మూడవ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్స్ఫర్ ద్వారా సుమారు 33 కోట్ల పైచిలుకుఅర్హులైనలబ్ధిదారులఖాతాలకుజమ చేయడం జరిగింద´న్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, బద్రి భాస్కర్ రెడ్డి, పట్టణ పొదుపు సంఘం లీడర్ బద్రి నాగేశ్వరమ్మ, మన్నె చిన్న రామిరెడ్డి, పెట్ల గోపాలు, సాంబ ,వెంకట్రామిరెడ్డి, వార్డ్ వాలంటీర్స్,సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు,పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసి పార్టీ జెండాను వార్డు కౌన్సిలర్ లు, పట్టణ అధ్యక్షులు చేతుల మీదుగా ఎగురవేయడం జరిగింది.

# కార్తీక మాసం స్నానం ఆచరించే భక్తులు నదీ తీర ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలి... - జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్.



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 14 విభారె న్యూస్.నేటి నుంచి డిసెంబర్ 11 వరకు కార్తీక మాసోత్సవాలు.కార్తీక మాసం పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే పొగమంచు లో శైవ ఆలయాలకు,నదీ తీర ప్రాంతాలు, అతి వేగంగా ప్రవహించే కాలువలు, వంకలు, లోతుగా ఉన్న చెరువులలో కార్తీక పుణ్యస్నానాలు ఆచరించడానికి వెళ్ళే భక్తులు తమ వెంట పిల్లలు, వృద్దులు, మహిళలను తీసుకొని వెళ్లినట్లయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ మంగళవారం ఒక ప్రకటనలో పలు జాగ్రత్తలు తెలియజేశారు. మహిళలు ఒంటరిగా వెళ్ళకూడదు.లోతుగా ఉన్న ప్రాంతాల కు వెళ్ళకూడదు.దీపాలు వెలిగించేటప్పుడు మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలి.దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి.కార్తీక మాస స్నానాలు, కార్తీ దీపాలు వదిలే ప్రాంతాలైన కర్నూలు లోని కర్నూలు వినాయక్ ఘాట్ ? కర్నూలు త్రీ టౌన్ పియస్, శ్రీ కాల్వబుగ్గ రామేశ్వర శివాలయం – ఓర్వకల్ పియస్,శ్రీ బ్రహ్మగుండేశ్వరం శివాలయం – వెల్దుర్తి పి.ఎస్.గురజాల గ్రామ శివాలయం – నందవరం పియస్. కర్నూలు టౌన్ తదితర నదీ తీర ప్రాంత శైవ ఆలయాల దగ్గర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము .ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ నదీ స్నానాలు ఆచరించి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచిం చారు.పోలీసు వారు సూచించే నిబంధనలు భక్తుల రక్షణ, భద్రత కొరకేనని,ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# నవంబర్ 16న రాయలసీమ హక్కుల దినోత్సవం : బొజ్జా దశరథరామిరెడ్డి.

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 14-శ్రీబాగ్ ఒడంబడిక 86 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న రాయలసీమ హక్కుల దినోత్సవ సభను విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం సమితి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో నవంబర్ 16 న రాయలసీమ హక్కుల దినోత్సవ సభ నిర్వహణ ఆవశ్యకతను దశరథ రామిరెడ్డి వివరించారు. సరిగ్గా 86 సంవత్సరాల క్రితం నవంబర్ 16, 1937లో మద్రాస్ నగరంలో ఆంధ్ర పత్రిక యజమాని కాశీనాధుని నాగేశ్వరరావు గారి "శ్రీబాగ్" అనే పేరు గల ఇంటిలో



రాయలసీమ పత్రం హక్కుల పత్రం పై ఆంధ్ర, రాయలసీమ నాయకులు సంతకాలు చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.రాయలసీమ ఎడారిగా మారకుండా,ఈ చీకటి చట్టాన్ని అడ్డుకోవడానికి పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్ లోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయం ప్రక్కన నవంబర్ 16న చేపడుతున్న రాయలసీమ హక్కుల దినోత్సవ సభలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు, ప్రజలందరూ పెద్దఎత్తున సభలో పాల్గొని విజయవంతం చేయాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, వై.యన్.రెడ్డి, కొమ్మా శ్రీహరి, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, షణ్ముఖరావు, క్రిష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

బుధవారం 15-11-2023

## తెలంగాణలో బిజెపి సైంధవపాత్ర !

కర్నాటకలో బిజెపి వ్యూహం బెడిసింది. అక్కడ ప్రజల ముందు బిజెపి పప్పులు ఉడకలేదు. కాంగ్రెస్ ఏదో వెలగబెడుతుందన్న నమ్మకం లేకపోయినా...ముందు బిజెపిని తరిమేయాలన్న కసితో ప్రజలు ఓటేసారు. ఎందుకంటే విపక్ష నేతలపై దాడులు, కేసులు ఇలా ఎన్నో రకాల వేధింపులు చేశారు. డికె శివకుమార్‌పై కేసులే ఇందుకు నిదర్శనం. రాజకీయ అవినీతిని చెండాడాల్సి వస్తే గట్టి చర్యలు తీసుకోవాలి. నిగ్గదీసి వారిని బోనులో నిలబెట్టాలి. కేవలం వేధింపులు కాకుండా పక్కా చర్యలకు పూనుకుని ఉంటే ప్రజలు హర్షిస్తారు. ఈ దేశంలో రాజకీయ అవినీతి, కార్పోరేట్ అక్రమాలు కలసిపోయి రాజ్యమేలుతున్నాయి. బిజెపి చేస్తున్న లేదా చేయిస్తున్న దాడులు కూడా అలాగే బెదరింపు వ్యవహారాలుగా మారాయి. తాజాగా తెలంగా ణలో కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఐటి దాడులు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఎవరి ప్రోత్సాహం, ప్రోద్బలంతో ఈ దాడులు చేశారన్నది స్వయంగా పొంగులేటే వెల్లడించారు. విషయమేమంటే బిజెపి చేస్తున్న రాజకీయాలు రానురాను ఏవగింపు కలిగించేవిగా ఉన్నాయి. బిజెపిని అధికారంలోకి తీసుకుని వస్తామన్న బిజెపి మాటలు కాస్తా పక్కదారి పట్టాయి. వ్యవహారం చూస్తుంటే బిజెపి వేస్తున్న ప్రతి అడుగూ.. బిఆర్ఎస్ అధికారం జారిపోకుండా, కాంగ్రెస్ గెలవకుండా చేస్తున్న ప్రయత్నాలుగానే ఉన్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు, విశ్లేషకులు చేస్తున్నట్లుగానే ఉన్నాయి. ఇకపోతే ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ను మార్చడంపై అందరూ ముక్కున వేలేసుకున్నారు. స్పీడ్‌గా నడుస్తున్న బండిని వదలడంపై వచ్చిన విమర్శలకు నేటికీ బిజెపి నాయకత్వం వద్ద సమాధానం లేదు. పార్టీని గాడిలో పెట్టి పరుగులు తీయిస్తున్న బండి సంజయ్‌ను తొలగించడం అన్నది ఎవరి వ్యూహాలక చిక్కడం లేదు. కానీ మొత్తంగా ఇప్పుడు అర్థమయ్యిందల్లా పరోక్షంగా బిఆర్ఎస్‌ను అధికారంలో కొనసాగించడం లేదా..బిజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పడేలా ప్లాన్ చేస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే అసలు విషయాన్ని వదిలేసి ఇప్పుడు బిసి సిఎం అంటూ చేస్తున్న ప్రకటనపై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంత దౌర్భాగ్యమా అని అనుకుంటున్నారు. బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించినా.. ఎస్సీ వర్గీకరణపై సాక్షాత్తూ ప్రధాని మోదీ నర్మగర్భంగా హామీ ఇచ్చినా ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చేస్తున్నా కూడా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఈ అంశాల ఆధారంగా కొంతమేర కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుందని మాత్రం ప్రతి ఒక్కరూ అంచనా వేస్తున్నారు. ఇలా జరగాలని కూడా బిజెపి కోరుకుంటుందా అన్నదే అనుమనం కలుగుతోంది. అయితే పక్కాగా అధికారంలోకి రావాలన్న విషయంలో బీజేపీ నాయకత్వం విఫలమైందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమని, కేసీఆర్ సర్కారును గద్దె దించుతామని చెబుతున్న బీజేపీ నాయకతులు కార్యాచరణలో ఆ తెగువను చూపడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. బీజేపీని గెలిపిస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించే విషయాన్ని జనంలోకి తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమైందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. 112 ఉపకులాలకు చెందిన బీసీ ఓటర్లున్నారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో బీసీలే ఎక్కువ ఈ సామాజివర్గాన్ని ఆకట్టుకుంటే సీఎం సీటు వస్తుందనేది అందరికీ తెలుసు. బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా ఇదే ఉద్దేశంతో బీసీ సీఎం నినాదాన్ని తెరమీదకు తెచ్చినా ఇక్కడ సీరియస్‌గా ఈ విషయంలో బిజెపికి చిత్తశుద్ధి లేదన్నది మాత్రం సుస్పష్టం. ఈ విషయాన్ని గాలికొదిలేశారనే విమర్శలున్నాయి. మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసేలా రాష్ట్ర నాయకత్వం ప్రచారం చేయడం లేదనే విమర్శలొస్తున్నాయి. దీనిపై ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపోతే ఎప్పుడూ పెద్దగా ఆసక్తి చూపని బిజెపి ఎన్నికల ముందు డ్రామాకు తెరతీసింది. ఎస్సీ వర్గీకరణ కోసం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నిర్వహించగా.. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావడమే గాకుండా...ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇదంతా కూడా ఎస్సీల్లో ఓ వర్గాన్ని కాంగ్రెస్‌కు దూరం చేసే ఎత్తుగడ గానే ఉంది. ఇంకా లోతుగా పరిశీలిస్తే బిజెపి ఎత్తుగడలన్నీ బిఆర్ఎస్ సూచనల మేరకే జరుగుతున్నాయని అర్థం అవుతోంది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాకుండా సైంధవపాత్ర పోషిస్తుందని అర్థం అవుతోంది. ఎస్సీల్లో మాదిగ ఉపకులాలకు చెందిన వారే ఎక్కువంగా ఉన్నారు. వర్గీకరణ కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాటం సాగుతోంది. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి ముగింపు పలకడానికి త్వరలోనే ఎస్సీ వర్గీకరణపై కమిటీని ఏర్పాటు చేసి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 30 ఏండ్లుగా సాగుతున్న మాదిగల పోరాటంలో తాను తోడుగా ఉంటానని, మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఒక సహాయకుడిగా పనిచేస్తానని ఆయన చెప్పారు. ఇదంతా కూడా ఎన్నికలకు ముందు జరిగిన తతంగమని మరచిపోరాదు. ఒకదాని వెనక ఒకటిగా బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలన్నీ, చేస్తున్న ప్రకటనలన్నీ కేవలం బిఆర్ఎస్ అధికారన్ని పదిలం చేసేవిగా ఉన్నాయి. దశాబ్దాల ఉద్యమం,యువకుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఏర్పడితే..పదేండ్లు పాలన సాగించిన బీఆర్ఎస్ మాత్రం అన్నివర్గాల ప్రజలను మోసంచేసిందన్న ఆరోపణలున్నాయి. కెసిఆర్ నిరంకుశ విధానాలపై ప్రజలు ఆందోళనలో ఉన్నారు. కెసిఆర్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్న భావన కనినిస్తోంది. తెలంగాణ గౌరవాన్ని, అస్థిత్వాన్ని బీఆర్ఎస్ సర్కారు కాపాడలేకపోయింది.

## కళ్ల ముందే పంటలు ఎండిపోతున్న పట్టించుకోని పాలకులు : ఇరిగెల

### రైతుల విషయంలో ఎమ్మెల్యేకు ముందు చూపు లేదు :ఇరిగెల రాంపుల్లారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇరిగెల

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 14 విభారె న్యూస్ :- రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆళ్లగడ్డ తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. ఆళ్లగడ్డ ప్రాంతంలో ఒకవైపు కె.సి కెనాల్ మరోవైపు తెలుగు గంగ ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో సాగునీరు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. శ్రీశైలం రిజర్వాయర్లో నీరు ఉన్నప్పుడు వాడుకోకపోవడం అనేది చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైందన్నారు. కేసీ కెనాల్ కు అరకొర నీరు వదలడంతో 25వ లాకు వరకు నీరు వచ్చే పరిస్థితులు కనబడడం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వలేమని అధికారులు చేతులెత్తేసారని ఆయన ఆరోపించారు. సాగునీటి విషయంలో స్థానిక శాసనసభ్యునికి ముందుచూపు లేకపోవడం పరిస్థితులు ఇలా దాపురించినందుకు ఆయనే బాధ్యత వహించాలన్నారు. వర్షాలు లేకపోవడంతో నీటి ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసినప్పటికీ ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారన్నారు. దీనికి తోడు త్రాగునీటి కష్టాలు మొదలయ్యాయని, రైతులకు ఇచ్చే ఉచిత కరెంటును 9 గంటల నుంచి 6 గంటలకు కుదించారని ఆరోపించారు. రైతులకు ఇచ్చే ట్రాన్స్ఫార్మర్ల రేటును భారీ స్థాయిలో పెంచారని, త్వరలో బోర్లకు మీటర్లు బిగిస్తారని అధికారులు చెబుతున్నారన్నారు. రైతులు కూడా ఆలోచించాలని ప్రభుత్వం వారికి చేస్తున్న అన్యాయాలను గుర్తించాలని ఇరిగెల సూచించారు. రైతుల తరఫున జనసేన తరపున పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాన్ని దించేందుకు టిడివి జనసేన ఒకటయ్యాయన్నారు. ఉమ్మడి అజెండాతో, ఉమ్మడి మేనిఫెస్టోతో ముందుకు వెళు_న్నామన్నారు. అటు రాష్ట్రంలో ఇటు ఆళ్లగడ్డలో వైకాపా పతనం దిశగా పనిచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి,జున్ను ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ నెహ్రూ సేవలు మరువ లేనివి

### పాఠశాల కరస్పాండెంట్ దండే వెంకట్ నరేష్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 14 - నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్ కరుణామయ ఉన్నత పాఠశాల,యందు మరియు పుసులూరులోని కరుణామయ యు.పి స్కూల్ నందుచిల్డ్రన్స్‌డేవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దండే వెంకట్ నరేష్. మాట్లాడుతూ పండిట్ నెహ్రూ భారత దేశ మొట్టమొదటి ప్రధానిగా భారతదేశానికి చేసిన సేవలను గుర్తుపెట్టుకుని అందరూ దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాయలసీమ ఆర్థో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాఠశాలకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ ఆర్థో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి యువశక్తిగా ఎదిగి భారతదేశానికి వెన్నుముకగా ఉండి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు , విద్యార్థినీ విద్యార్థులు చదువుపై ఏకాగ్రత, శ్రద్ధతో ఉత్తమ ర్యాంకులు తెచ్చుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి మాట్లాడుతూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, వచ్చే అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను కోరారు. డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానము, అకెడమిక్స్ లో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు . ఈ సందర్భంగా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం బహుమతుల పంపిణి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 14-గత నెల జమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీరత్ క్విజ్ పరీక్ష ఫలితాల బహుమతులు జమాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎంబి జమాన్ అధ్యక్షతన ముఖ్య అతిథి ఎమ్మెల్సీ సి. ఈసాక్ బాషా చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి పదివేల రూపాయలు నంద్యాల ముల్లాంపేట బాలికల ఉర్దూ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని షేక్ షకీరాకు దక్కింది. రెండవ బహుమతి 5000 రూపాయలు టెక్కే మున్సిపల్ హైస్కూల్ కు చెందిన విద్యార్థి షేక్ మహబూబ్ బాషాకి, మూడవ బహుమతి 3000 రూపాయలు అభ్యుదయ విద్యనికేతన్ కు చెందిన విద్యార్థి షేక్ రేష్మ అనే విద్యార్థినికి దక్కింది. వీటితో పాటు 17 కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ మాట్లాడుతూ జమాన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గత 8 సంవత్స రాల నుండి నిరంతరంగా నిర్వహి స్తున్న సీరత్ క్విజ్ లాంటి మహత్త రమైన కార్యక్రమాన్ని అభినందిం చారు. దీనివల్ల మహా ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం జీవిత చరిత్ర, మహోన్నత నడవడికను విద్యార్థులు అవలుబిం చుకొని సమాజానికి మంచి పౌరులుగా తయారవు తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా , ఆల్మేవ అబు లైజ్, ముస్లిం జేఏసీ అతావుల్లాఖాన్, సీనియర్ న్యాయవాది మదినితో పాటు కో ఆప్షన్ సభ్యులు సలాముల్లా, కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, వైసీపీ నాయకులు నిజాంఖాన్, ప్రముఖ బిల్డర్ అబ్దుల్లా, నేషనల్ స్కూల్ కరెస్పాండెంట్ ఖాజా హుస్సేన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చైతన్య స్కూల్ బస్సుల పై చర్య తీసుకోవాలి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 14 డోన్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పేరు మీద నడుపుతున్న టువంటి ఓనిరో స్కూల్ బస్సులపై చర్య తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు తెలుగు విజయ్ కుమార్ మరియు నియోజకవర్గ నాయకులు సునీల్, మధు , సురేంద్ర లు బుధవారం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ కి మోటర్ వాహన కార్యాలయం నందు వినతిపత్రం అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలోఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల పట్ల ఏమాత్రం బాధ్యతగా లేకుండా వారి స్కూల్ బస్సుల్లో పరిమితి మించి విద్యార్థులనుబస్సుల్లో ఎక్కిస్తున్నారని, విద్యార్థులకు సౌకర్యం లేకపోయినప్పటికీ చాలా దూరం ప్రయాణం చేస్తుండడం చాలా బాధాకరమని మరి స్కూల్ యజమాన్యం మాత్రం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థులకు మాత్రం ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోగా ఫీజులు మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు అధిక భారంగా ఉన్న బస్సు ఫీజులను స్కూల్ ఫీజులను తగ్గించకపోతే ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చరణ్ ,అజయ్, మధు ,జగన్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

### శ్రీరాములు వైసీపీ వార్డు ఇన్ చార్జ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 14-సంక్షేమమే జగనన్న లక్ష్యం అని పొన్నాపురం కౌన్సిలర్ నారాయణమ్మ. వైసీపీ ఇన్ చార్జ్ శ్రీరాములు పేర్కొన్నారు . మంగళవారం పొన్నాపురం సచివాలయ 2 లో వైసీపీ శ్రీరాములు అధ్యక్షతనతో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు మేష్మ పీడీభాస్కర్ రెడ్డి హాజరు అయ్యారు.ముందుగా సచివాలయ కన్వీనర్లుగృహ సారథులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి 2వ సచివాలయంకు చేరుకొని డిబిటి - నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించిన అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన వైయస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరిస్తూ వైకాపా ముఖ్యనాయకులు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలింటర్లతో కలిసి గృహాలను సందర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, సచివాలయకన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## నెహ్రూ జయంతిని పురస్కరించుకున్న పెన్షనర్లు...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 14 నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మౌలాలికి సంఘం నాయకులు సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కే ఎన్ భాను సింగ్ సంఘం నాయకులు గోపాల్, గాలయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా దీవెనకు ఉమ్మడి బ్యాంకు ఖాతా ఈ నెల 24 చివరి తేది

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 14 - : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఅమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెనకు తల్లితో పాటు విద్యార్థికి ఉమ్మడి బ్యాంకు ఖాతా ఉండాలని ప్రభుత్వ కార్యదర్శి జి.జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు కొత్తగా ఓపెన్ చేసే ఈ ఖాతాలో విద్యా ర్థి ప్రాధమిక ఖాతాదారుగా, తల్లి ద్వితీయ ఖాతాదారుగా ఉండాలన్నారు. ఎస్సీ విద్యార్థులకు, 2022-23విద్యా సంవత్సరంలో చివరి సంవత్సరం చదువుతున్న అన్ని కేటగిరీలకు చెందిన విద్యార్థులకు ఉమ్మడి ఖాతా అవసరం లేదన్నారు. ఉమ్మడి ఖాతాలో ఎలాంటి డెబిట్ కార్డు లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉం డరాదన్నారు. ఈ నెల 24వ తేదిలోగా ఉమ్మడి బ్యాం కు ఖాతాలను తెరవాలని.. వివరాలను గ్రామ/వార్డు సచివాలయాల్లో అందించాలన్నారు. ఈ నెల 28న జగ నన్న విద్యా దీవెన 4వ విడత నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని అన్నారు.

# కెవి సుబ్బారెడ్డి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 14 విభారె న్యూస్ :- స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఆళ్లగడ్డ పట్టణంలోని కె వి సుబ్బారెడ్డి హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు ఓబన్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షుడు టి అమీర్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విజయ్ కుమార్ ఆచారి, రాజ్యలక్ష్మి, రాజ్, ఓబులపతి, మరియు విద్యార్థులతో కలిసి ఓబన్న, అమీర్ భాష లు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రీడారంగంలో విజ్ఞాన రంగంలో విజేతలకు అమిర్ భాష చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

# సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండా ఆవిష్కరించిన బ్యాంకు డైరెక్టర్ గంగుండి శ్రీరామ్.



ఎమ్మిగనూరు నవంబర్ 14 విభారె న్యూస్. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో 70వ సహకార వారోత్సవాలు సందర్భంగా కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కార్యాలయంలో చైర్మన్ యూకె.రాజశేఖర్ ఆధ్వర్యంలో మొదటి.రోజు టౌన్ బ్యాంక్ నందు డైరెక్టర్ గంగుండి శ్రీరామ్ సహకార సంఘ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో గంగాధర్ డైరెక్టర్లు చాంద్ షేక్ వడ్డే రంగన్న మహానందయ్య శెట్టి బుడ్డప్ప శ్రీరామ్ రజాక్, పల్లవి రాజశేఖర్, సి ఈ ఓ గంగాధర్,బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్ఫూర్తి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 14 ఉరవకొండ గ్రామీణ ప్రాంతానికి చెందిన మహబూబ్ బాషా అనే వృద్ధుడు గత కొంతకాలంగా యాచించుకొంటూ డోన్ పట్టణ పరిసర ప్రాంతాల్లో జీవించేవాడు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరగా స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో అతడికి అయిదు రోజుల పాటు వైద్యం, ఆహారం అందించగా అతడు కొంత కోలుకున్నాక, అతడి సంరక్షణ నిమిత్తం అనంతపురం పక్కన గల బెరాక వృద్ధాశ్రమంలో చేర్చడం జరిగింది. వృద్ధుడిని ఆశ్రమంలో చేర్చడానికి సాయం అందించిన దాతలకు, బెరాక ఆశ్రమ నిర్వాహకులు తిమోతి కి స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. అభాగ్యుడికి సపర్యలు చేసి ఆశ్రమం చేర్చి మానవత్వాన్ని చాటుకున్న స్ఫూర్తి సభ్యుల సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మధు, చంద్ర, ఓబుళాపురం క్రిష్ణారెడ్డి, అనంతపురం సాయి ట్రస్ట్ విజయ సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయమును తనిఖీ చేసిన ఎమ్మెల్యే..



ఎమ్మిగనూరు నవంబర్ 14 విభారె న్యూస్. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో శాఖ గ్రంథాలయం నందు ఆకస్మికంగా స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే. బాబురావు



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 14 విభారె న్యూస్.భారత దేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం కర్నూలు నగరంలో ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్య సమరయోధులు భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ప్రాజెక్టులు,విద్యాసంస్థలు. విమానాశ్రయాలు నెలకొల్పి దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘనత నెహ్రూదని అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహం కర్నూలు నగరంలో లేకపోవడం చాలా బాధాకరమని కనుక ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి కర్నూలు నగరం నందలి శ్రీరామ టాకీస్ సర్కిల్ నందు గాని, మౌర్య ఇన్ సర్కిల్ నందు గాని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయవలసిందిగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కోరుచున్నదని మనకు స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం భారత తొలి ప్రధాన మంత్రిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎన్నిక అయ్యారని,నెహ్రూ మంచి పరిపాలనా దక్షుడని ఆగర్భ శ్రీమంతుడయినా నిరాడంబరుడని స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితం గడిపాడని నెహ్రూ గారు మంచి రచయితగా, పండితుడుగా, చరిత్రకారుడిగా భారతదేశ రాజకీయాల్లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారని భారత దేశ మొదటి ప్రధాని అయ్యాక దేశాన్ని అనేక సంక్షోభాల నుండి గట్టెక్కించాడని నెహ్రూ భారత ప్రజాస్వామ్య సౌధానికి నిర్మాత అయ్యాడని ప్రజాస్వామిక విధానం ఐదేళ్ల ఎన్నికల విధానం వల్లనే సాధారణ వ్యక్తులు ప్రజా ప్రతినిధులు కాగలుగుతున్నారని ప్రజాస్వామ్యంలో నియంతల మెడలు వంచేది ఎన్నికల విధానమేనని ఈ ఎన్నికల విధానం లేకపోతే భారతదేశం కూడా మరో పాకిస్థాన్ లా,మయన్మార్ లా తయారై ఉండేదని సమసమాజ స్థాపనే పరిపాలన లక్ష్యం కావాలని నెహ్రూగారు ఆకాంక్షించారని, ఆయనకు చిన్న పిల్లలంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని బాబురావు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాట్లాడుతూ కొలిమిగుండ్లలో వైకాపా నాయకులు దళిత న్యాయవాది విజయకుమార్ పై దాడి చేయడం హేయమైన చర్య అని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని నేటి వైసిపి ప్రభుత్వంలో దళితులపైన మైనార్టీల పైన దాడులు అధికమయ్యాయని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పి గద్దెదింపే రోజులు దగ్గర పడ్డాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి పాటుపడిందని దళితులకు భూములు మరియు ఇల్లు ఇంటి స్థలాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని మారెప్ప అభిప్రాయపడ్డారు. ముందుగా పార్టీ కార్యాలయంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరంరాధాకృష్ణమాజీమంత్రి మూలింటి మారెప్ప, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులుబిబతుకన్న,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.ప్రమీలసేవాదళ్‌జిల్లా అధ్యక్షురాలుఏ వెంకట సుజాత సేవాదళ్ సిటీ అధ్యక్షురాలుపి రాధిక ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యు సత్యరాజు బీసీ సెల్ అధ్యక్షులుబిమద్దిలేటిడిసిసి కార్యదర్శులు రియాజ్ అహ్మద్ ఈ లాజరస్ ఎజాస్ అహ్మద్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖాద్రీ కాంగ్రెస్ నాయకులు సాంబశివుడు బి సుబ్రహ్మణ్యంశివానంద్ దేవకుమార్ విక్టర్ అబ్దుల్ హై రాజేంద్రప్రసాద్ వశీ భాష ఎస్ మాలిక్ నాగశేషు వెంకట్ రెడ్డి కొత్తపేటమున్నఐఎన్టీయూసీ నాయకులు జేమ్స్ ఆనందం వెంకటేశ్వర్లు మహిళా కాంగ్రెస్ నాయకులు కేవీ లక్ష్మి సారమ్మ మద్దమ్మ అయ్యమ్మ హైమావతి పుష్పలీల రాజేశ్వరి కరుణమ్మ లలితమ్మ మొదలగు వారు పాల్గొన్నారు..

# నేటి బాలలే రేపటి పౌరులు

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 14 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నేడు బాలల దినోత్సవం జరుపుకుంటారు. పుట్టుకతోనే శ్రీమంతుడు అయిన నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టం అంతేగాక ఆయన ధరించే కోటుకు గులాబీ పువ్వు ను ధరిస్తారు. నెహ్రూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి, మహాత్మా గాంధీ వెంట నడిచాడు. జైలుకు వెళ్లిన నెహ్రూ అక్కడ డిస్కవరీ ఆఫ్ ఇండియా గ్రంథ రచన చేశారు. ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి పంచశీల సూత్రాలను చేపట్టి, బహుళార్థక సాధక ప్రాజెక్టులు చేపట్టారు.అందులో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఒకటి. 1947 నుండి 1964 వరకు ఎక్కువ కాలం ప్రధాన మంత్రి గా పనిచేశారు. ఆ తర్వాత తన కూతురు ఇందిరాగాంధీ రాజకీయ రంగం లో ప్రవేశించి మొదటి మహిళా ప్రధానమంత్రి గా పనిచేశారు. ఈ సందర్భంగా







విద్యార్థులకు ప్రజాశక్తి దినపత్రిక వారిచే ముద్రించిన చిరుమువ్వలు అనే పుస్తకం ను పంపిణీ చేశారు.అందులో విద్యార్థులచే రాయబడిన గేయాలు,కథలు, కవితలు, వ్యాసాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, వెంకట లక్ష్మి, లక్ష్మయ్య, రవిశేఖర్, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా,రాధ, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, భూకాంతరెడ్డి , మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, లక్ష్మి ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, ముని రాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు అన్నప్రసాద వితరణ.




ఎమ్మిగనూరు నవంబర్ 14 విభారె న్యూస్.స్థానిక శిల్ప ఎస్టేట్లో ఉన్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధారణ చేసిన స్వాములందరికీ అన్న ప్రసాద వితరణము జరపడము గత కొద్ది సంవత్సరముల నుండి జరుగుతున్నది. అందులో భాగంగానే 14.11.2023 మంగళవారము కార్తీక శుద్ధ పాడ్యమి మొదలుకొని మాల ధారణ స్వాములందరికీ అన్న ప్రసాద వితరణము ప్రారంభించడం జరిగింది. మొదటిరోజు కార్తీక పాడ్యమి మంగళవారం రోజు శ్రీమతి అరుణ జ్యోతి, వీరేంద్రబాబు, శ్రీమతి సునీత, శ్రీనివాసులు దంపతులు అన్నదాన వితరణకు ఏర్పాటు చేయడం జరిగింది. వారిని, వారి కుటుంబాలను శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని, ఎల్లవేళలా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారిని ప్రార్థించారు. ఆలయంలో అన్నదాన వితరణ చేయదలుచుకున్న దాతలు కమిటీ వారిని సంప్రదించి తగు తేదీలను నమోదు చేసుకోగలరని ఆలయ కమిటీ సభ్యులకు కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు: 9951801818.

# రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ కేంద్రానికి తాకట్టు పెట్టారు... సిపిఐ.



విజయవాడలో 30 గంటల దీక్షకు పిలుపు.ఎమ్మిగనూరు టౌన్, నవంబర్ 14 విభారె న్యూస్:-రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ కేంద్రానికి తాకట్టు పెడుతున్నారని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు. కృష్ణా జలాల వాటాను పునర్ పంపిణీ పై గజెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడమే అన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు మేలుకున్న రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యారన్నారు.ఎందుకు నీరసంగా ఈనెల 20,21 తేదీలలో విజయవాడలో 30 గంటల పాటు నిరసన దీక్షలను చేపడుతున్నామని దాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, భాస్కర్ యాదవులు మాట్లాడుతూ 440మండలాలలో కరువు నెలకొందనికేవలం13 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించాలని విమర్శించారు. ఉపాధి లేక రైతులు పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్న వారికి ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రాష్ట్ర పరిస్థితులపైనిరసన తెలిపేందుకే 30 గంటలదీక్షనుదీక్షను చేపడుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బీటీ రంగన్న, దాదావలి, రెహమాన్ ,తిమ్మగురుడు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారంను పురస్కరించుకుని శ్రీ సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు నవంబర్ 14 విభారెన్యూస్.పట్టణంలోని మెయిన్ బజార్‌లో వెలసిన శ్రీ సుంకులమ్మదేవాలయం లో కార్తీకమాసంమొదటి మంగళవారంపురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాతః కాలంలోనేఅమ్మవారికి ప్రత్యేక అభిషేకం,అర్చన,పూలమాలవేసి అలంకరణచేసిమహామంగళహారతినినిర్వహించారు. అమ్మవారిదర్శనంకోసంభక్తులు విరివిగా పాల్గొన్నారు. మహిళలు తమ యొక్క మొక్కులు తీర్చుకుని అమ్మవారికి ఒడిబియ్యం ను సమర్పించుకున్నారు. అనంతరం మహా మంగళహారతి తీసుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైనారు.

# మురికి కాలువలు శుభ్రం చేయండి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 14 డోన్ మండలం ఎర్రగుంట్ల గ్రామంలో సకాలంలో మురుకి కాలువలు శుభ్రం చేయనందున కాలువలలో అధికమైన మురికి నీరు గ్రామంలోని రహదారులపై పారుతుందని అలాగే ప్రభుత్వ పాఠశాల సమీపంలో కూడా మురికినీరు అధిక సంఖ్యలో చేరిందని దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్ షిప్‌లో ఆళ్లగడ్డ విద్యార్థుల ప్రతిభ



ఫోటో రైట్ అప్ :- విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యంఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్14 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాల విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో అండర్ -8 రిశ్విత భాయ్ మొదటి స్థానాన్ని,బాలురవిభాగంలో అండర్ - 8 మన్విత్ నాయక్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారని ప్రధానాచార్య సావిత్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన పోషకుల సమావేశంలో చిన్నారులు రిశ్విత భాయ్, మన్విత్ నాయక్ లను పాఠశాల అధ్యక్షులు, పారిశ్రామికవేత్త టిఎంసి వేణుగోపాల్, పాఠశాల కార్యదర్శిగోపాల్ రావు, ఉపాధ్యక్షులు రామలింగేశ్వరనీ సభ్యులు రమణయ్య లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగావిచ్చేసిననంద్యాల జిల్లా సహకార దర్శి మీసాల సుబ్బారావు, పాఠశాల ఆచార్యులు తులస, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు జనసేన - టిడిపి పార్టీల సమావేశాల నిర్వహణ బాధ్యులుగా రేఖగౌడ్ ఎంపిక.

**- ఉమ్మడి పార్టీల అభ్యర్ధి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం.. : గానిగ బాషా.**



ఎమ్మిగనూరు నవంబర్ 14 విభారె న్యూస్..జనసేన - టిడిపి పార్టీల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సమావేశాలకు నిర్వహణ సంప్రదింపుల బాధ్యతలను జనసేన పార్టీ ఎమ్మిగనూరు ఇంఛార్జి రేఖగౌడ్ ఎంపికపై గోనెగండ్ల మండల జనసేన నాయకులు గానిగ బాషా, మాలిక్ ,ఖాసిం వలి,హర్షం వ్యక్తం చేశారు, ఉభయ పక్షాల ఆధ్వర్యంలో జరిగే సమావేశాలకు కార్యక్రమాలకు కార్యకర్తలను సమన్వయ పరిచే బాధ్యతలను అధినేత పవన్ కళ్యాణ్ అప్పగించారని త్వరలోనే అధిష్టానం పిలుపు మేరకు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో చేసే భవిష్యత్ కార్యాచరణపై జనసేన - టిడిపి పార్టీలు ఉమ్మడిగా ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఉమ్మడి పార్టీల నుంచి పోటీచేసే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కోసం సైనికుల్లా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దిలేటి, మల్లి,వెంకటేష్ పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

ఎమ్మిగనూరు నవంబర్ 14 విభారె న్యూస్.పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మంగళవారం ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును మనం బాలల దినోత్సవం వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ కి పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజుని మనదేశంలో చిల్డ్రన్స్ డే గా పరిగణిస్తామని తెలిపారు. అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఒక అమూల్యమైన వరం అన్నారు. నవంబర్ మాసం అంటేనే బాలలకు పండగ మాసమని ఎందుకంటే ఈ నెల మొత్తం అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు బాలల దినోత్సవాలు జరుపుకుంటారని చెప్పారు. అనంతరం నిర్వహించిన పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉరుకుందు. చాంప్స్ ఇంచార్జ్ అనురాధ. అధ్యాపక, అధ్యాపేకతర బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిసంక్షేమ పాలనను ఆశీర్వదించండి : ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి





గోనెగండ్ల నవంబర్ 14 విభారె న్యూస్ ప్రతినిధి:- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల కేంద్రమైనా గోనెగండ్లలో సచివాలయం4 కోడ్ (11390582) లో పదకొండు రోజు ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్ని వర్గాలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న కి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" విజ్ఞప్తి చేశారు. గోనెగండ్లలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు.బి×?? ఈ సందర్భంగా "ఎర్రకోట జగనన్న" మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరాతీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల అమల్లో మహిళలకే పెద్దపీట వేస్తున్నారని, అర్హత కలిగిన వారందరికీ ఇంటివద్ద కే అందిస్తున్నట్లు వివరించారు. గత టీడీపీ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసగించారని ఆరోపించారు. టీడీపీ నేతలు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు భవిష్యత్తు కు గ్యారెంటీ అంటూ ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు.?? ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, వైఎస్సార్సీపీ నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల యూత్ అధ్యక్షుడు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు, ఏఅూ మండల కన్వీనర్, కన్వీనర్లు, గృహా సారథులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలోగ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 14 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో మంగళవారం గ్రంధాలయ వారోత్సవాలు గ్రంధాలయ అధికారి అరుణ కుమారి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజైన బాలల దినోత్సవం పురస్కరించుకొని గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు అమిర్ భాష, న్యాయవాది షహీనా బేగంలు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యత తో పాటు బాలల దినోత్సవం గురించి వివరించారు. ప్రభుత్వం బహుళ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏటా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలను ఆళ్లగడ్డలో విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి అరుణ కుమారి పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తే అంబేద్కర్ తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ ,కే ప్రథమ స్థానం



పెద్దకడబూరు నవంబర్ 14 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో ఎం,ఆర్.పి.యస్.జిల్లాకమిటి సభ్యులు బొగ్గుల తిక్కన్న మాట్లాడుతూ మహిళా బిల్లు, కాశ్మీర్, అయోధ్య, లాంటి సమస్య నే అవలీలగా పరిష్కరించిన, ప్రధాని కీ, వర్గీకరణ సమస్యే కాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 15% రిజర్వేషన్ ను ఎ.బి.సి.డి.గా వర్గీకరించి చట్టబద్ధత కల్పిస్తే మాదిగలు వాటి ఉపకులాల గుండెల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తర్వాత ప్రధాని నరేంద్ర మోడీకే ప్రథమ స్థానం నిన్న వర్గాల్లో లభిస్తుందని మాజీ ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులుబొగ్గుల తిక్కన ఆశాభావం వ్యక్తం చేశాడు. మాదిగలు వాటి ఉపకులాల 30 ఏళ్లు చిరకాల వాంఛ అయిన ఎస్సీ వర్గీకరణకు కేటగిరీజేషన్ లేక మాదిగలు వాటి ఉపకులలో విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో అలాగే రాజకీయ రంగంలో పూర్తిగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అధికారంలోకి వచ్చిన పలు పార్టీలు 30 సంవత్సరముల నుంచి వివిధ కమిటీలు వేసి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగలు వాటి ఉపకులాలు ఓట్ల లబ్ధి పొందిన తర్వాత చివరికి వర్గీకరించకుండా వారి బతుకులుతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు .ఇలాంటి తరుణంలో మాదిగలకు వాటి ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చేసేలా ప్రధాని నరేంద్ర మోడీ పైన వత్తిడి తెచ్చినందుకే ఈనెల 11న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ నందు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు ప్రధాని హాజరై 30 సం..లుగా, నలుగుతున్న ఎస్సీ వర్గీకరణ విషయానికి త్వరలోనే పులిస్టాప్ పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని సందేశం ఇవ్వడం హర్షించి స్వాగతించవలసిన అంశం అని తెలియజేశారు. 2000 నుంచి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ అమలు అయితే మాదిగలు వాటి ఉపకులాలు జీవితాలు ఎంతగా మారాయని నాలుగు సంవత్సరాల లోనే 20 వేల పైగా మాదిగ ఉప కులాలు లబ్ధి పొందాయని ఈ విషయాన్ని సోదరులైన మాలలు జర్రించుకోలేక సుప్రీంకోర్టుకు వెళ్లి కొట్టివేయించడం బాధ కలిగించిందని తెలిపారు తండ్రికి సంబంధించిన ఆస్తి అందరూ పంచుకొని అనుభవించడం న్యాయమని 15/ శాతం రిజర్వేషన్ ఒక్క మాలలే సింహభాగాన్ని అనుభవించడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించాడు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మాలలు వెళ్లి పదవులు పొంది మాదిగలు వాటి ఉపకులాలు అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదని ఆయన తెలిపారు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ మాలలు అత్యంత కీలకమైన పోస్టుల్లో ఉండబట్టే ఎస్సీ వర్గీకరణ జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పుడు నివేదికలు ఇవ్వబట్టే వర్గీకరణ జరగకుండా కాలయాపన అవుతుందని ఆయన ఆరోపించాడు రిజర్వేషన్ ఫలాలు మాలల సోత్తుకాదని యావత్ దళిత ప్రజల సొత్తని రిజర్వేషన్ ఫలాలను వారి వారి జనాభా దామాషా ప్రకారం అనుభవించడం న్యాయమని ఆయన తెలిపారు పున్నయ్య కమిషన్, ఉషా మెహర కమిషన్ మాదిగలకు వాటి ఉపకులాలకు రిజర్వేషన్లు జరుగుతున్న వ్యత్యాసాన్ని తెలియజేసిందని ఈ విషయం కేంద్రంలో రాష్ట్రంలో అధికార పెద్దలందరికీ తెలుసునని తెలిసి కూడా ఎందుకు వర్గీకరించడం లేదని ఆయన ప్రశ్నించారు.నరేంద్ర మోడీపై మాదిగలు వాటి ఉపకులాలు సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నాం తప్పకుండా ఆయన నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని ఎస్సీలను ఏబిసిడిలు వర్గీకరిస్తే మేమంతా కూడా మా గుండెల్లో ప్రధాని నరేంద్ర మోడీకి గూడు కట్టుకొని వర్గీకరణను చేసిన దేవుడని కొనియాడతామని ఈ సందర్భంగా తెలుపుతున్నాం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తర్వాత మోడీకే ప్రథమ స్థానంతో పాటు ఆయన బాటలో నడుస్తామని తెలుపుచున్నాం కేంద్రంలోనూ అనేకమైన కీలక పదవులు ఎస్సీ వాటి ఉపకులాలకు కేటాయించిన ఘనత కూడా ప్రధాన నరేంద్ర మోడీకి దక్కుతుందని తెలుపుతున్నాం. అదేవిధంగా 30 ఏళ్లుగా కుట్రలు ,కుతంత్రాలు, ఎన్నో వెన్నుపోట్లు ,కన్నీళ్లు ,శ్రమ, నిందలు, అవమానాలు, అడ్డంకులు, అవరోధాలు అధికమించి సజీవంగా ఉద్యమాన్ని నిలబెట్టుకుంటూ కోటి మంది మాదిగల ప్రజల ఆకాంక్ష అయిన వర్గీకరణ కోసం మాదిగల ముందుకే ప్రధాని తెచ్చి వర్గీకరణ చేయండి అని నినదించిన ఘనత కృష్ణ మాదిగ దక్కుతుందని ఆయన నాయకత్వంలోనే మాదిగ , ఉప కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలుపుతున్నాం

## ఉపాధి పనులను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ శివ ప్రసాద్ గారు, ఉపాధి పనులు ప్రారంభించడం వలసలు పోలేదు అంటున్న గ్రామస్థులు





పెద్దకడబూరు నవంబర్ 14 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం, గవి గట్టు గ్రామంలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ ఉపాధి పనులను చూడడం జరిగింది, కూలీలతో మాట్లాడుతూ ఈ పని చేయడం వలన ఉపయోగాల గురించి కూలీలను అడగడం జరిగింది, కాలువలో పూడికతీత పనిచేయడం వలన, పక్కన పొలాల్లోకి బాగా వర్షం వచ్చినప్పుడు నీళ్లు రాకుండా ఉంటాయి, రైతుల అభిప్రాయం మేరకు ఈ పని చేస్తున్నాము, మాకు రోజుకు 272శ్రీ-రూపాయలు కూలి వస్తుంది, మా గ్రామంలో ఉపాధి పని జరుగుతున్నందు వలన మేము వలస పోవడం లేదు, అని కూలీలు చెప్పడం జరిగింది, జాయింట్ కమిషనర్ గారు ఈ పనులతో పాటు పండ్ల తోటల ను బోరు ఉన్నవారు మాత్రమే కాదు, వర్షాధార పొలంలో కూడా వేసుకుంటే, మూడు సంవత్సరాలు చెట్టు, గుంత, మొక్కలు, ఎరువులకు, ప్రతినెల మొక్కల దగ్గర కలుపుతీయుట, ప్రతినెల నీళ్లు పోసుకొని మొక్కలు బ్రతికించడానికి, 60 వేసుకుంటే నెలకు 1800/-అన్ని ప్రభుత్వమే భరిస్తుంది, వీటిని ఉపయోగించుకోండి అని, కూలీలకు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎడిపి లోకేశ్వర్ గారు,ఎపిఓ రామన్న గారు,ఇసి ఖాదర్ బాషా,సిటిఎ గిడ్డయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్, మేటి నరసయ్య పాల్గొన్నారు.

## నెహ్రూ సేవలు మరువలేనివని: ఎంఈఓ రావు మూర్తి

### గ్రంథాలయంలో బాలల దినోత్సవం





పెద్దకడబూరు నవంబర్ 14 ( విభారె న్యూస్ ) పెద్దకడబూరు మండలం కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ గ్రంథాలయం నందు లైబ్రేరియన్ ఆశాజ్యోతి అధ్వర్యంలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సేవలు ఎప్పటికీ మరువలేనివని వారోత్సవాలలో భాగంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూకు బాలలంటే చాలా ఇష్టమని అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకొంటామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## డంపు యార్డ్ పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 14- నంద్యాల పట్టణం లో గల పీవీ నగర యందు ఉన్న డంపు యార్డు ను మంగళవారం మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. డీఈ మదు కుమార్ . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. కలసి పర్యటించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190